# సమూయేలు

## రెండవ గ్రంథము

## 2 సమూయేలు 1వ అధ్యాయము

1 దావీదు అమాలేకీయులను హతము చేసి తిరిగి వచ్చెను. సౌలు మృతినొందిన తరువాత అతడు సిక్లగులో రెండు దినము లుండెను. 2 మూడవ దినమున బట్టలు చింపుకొని తలమీద బుగ్గి పోసికొనిన యొకడు సౌలు నొద్దనున్న దండులో నుండి వచ్చెను. 3 అతడు దావీదును దర్శించి నేలను సాగిలపడి నమస్కారము చేయగా దావీదు– నీవెక్కడ నుండి వచ్చితివని యడిగెను. అందుకు వాడు – ఇశ్రాయేలీయుల సైన్యములోనుండి నేను తప్పించుకొని వచ్చితిననెను. 4 – జరిగిన సంగతులేవో నాతో చెప్పుమని దావీదు సెలవియ్యగా వాడు – జనులు యుద్ధమందు నిలువలేక పారిపోయిరి. అనేకులు పడి చచ్చిరి, సౌలును అతని కుమారుడైన యోనాతానును మరణమైరి అనెను. 5 – సౌలును అతని కుమారుడైన యోనాతాను మరణమైరని నీకేలాగు తెలిసినది అని దావీదు వాని నడుగగా వాడిట్లనెను 6 – గిల్బోవ పర్వతమునకు నేను అకస్మాత్తుగా వచ్చినప్పుడు సౌలు తన యీటెమీద ఆనుకొనియుండెను. 7 అతడు రథములును రౌతులును తనను వెనువెంట తగులుచుండుట చూచి వెనుక తిరిగి నన్ను కనుగొని పిలిచెను. అందుకు – చిత్తము నా యేలినవాడా అని నేనంటిని. 8 – నీవెవడని అతడు నన్నడుగగా – నేను అమాలేకీయుడనని చెప్పితిని. 9 అతడు – నా ప్రాణము ఇంక నాలో ఉన్నదిగాని తలత్రిప్పుచేత నేను బహు బాధపడుచున్నాను; నీవు నా దగ్గర నిలువబడి నన్ను చంపుమని సెలవియ్యగా, ఈలాగు పడిన తరువాత అతడు బ్రదుకడని నేను నిశ్చయించుకొని అతని దగ్గర నిలిచి అతని చంపితిని; 10 తరువాత అతని తలమీదనున్న కిరీటమును హస్తకంకణములను తీసికొని నా యేలినవాడవైన నీయొద్దకు వాటిని తెచ్చియున్నాను అనెను. 11 దావీదు ఆ వార్త విని తన వస్త్రములు చింపుకొనెను. అతని యొద్ద నున్న వారందరును ఆలాగున చేసి 12 సౌలును యోనాతానును యెహోవా జనులును ఇశ్రాయేలు ఇంటివారును యుద్ధములో కూలిరని వారిని గూర్చి దుఃఖపడుచు ఏడ్చుచు సాయంత్రము 13 వరకు ఉపవాసముండిరి. 13 తరువాత దావీదు – నీవెక్కడ నుండి వచ్చితివని ఆ వార్త తెచ్చినవాని నడుగగా వాడు – నేను ఇశ్రాయేలు దేశమున నివసించు అమాలేకీయుడగు ఒకని కుమారుడననెను. 14 అందుకు దావీదు – భయపడక 16 యెహోవా అభిషేకించిన వానిని చంపుటకు నీవేల అతని మీద చెయ్యి ఎత్తితివి? 15 యెహోవా అభిషేకించిన వానిని నేను చంపితినని నీవు చెప్పితివే; 16 నీ నోటిమాటయే నీ మీద సాక్ష్యము గనుక నీ ప్రాణమునకు నీవే ఉత్తరవాదివని వానితో చెప్పి తనవారిలో ఒకని పిలిచి – నీవు పోయి వాని చంపుమనగా అతడు వానిని కొట్టి చంపెను. 17యూదావారికి అభ్యాసము చేయవలెనని దావీదు సౌలును గూర్చియు అతని కుమారుడైన యోనాతానును గూర్చియు ధనుర్గీతమొకటి చేసి దానినిబట్టి విలాపము సలిపెను. 18 అది యాషారు గ్రంథమందు లిఖింపబడియున్నది. ఎట్లనగా – 19 ఇశ్రాయేలూ, నీకు భూషణమగువారు నీ ఉన్నత స్థలములమీద హతులైరి అహహా బలాఢ్యులు పడిపోయిరి. 20 ఫిలిష్తీయుల

కుమార్తెలు సంతోషింపకుందునట్లు సున్నతిలేనివారి కుమార్తెలు జయమని చెప్ప కుందునట్లు ఈ సమాచారము
గాతులో తెలియజేయకుడి అష్కెలోను వీధులలో ప్రకటన చేయకుడి. 21 గిల్బోవ పర్వతములారా మీ మీద
మంచైనను వర్షమైనను ప్రథమ ఫలార్పణకు తగిన పైరుగల చేలైనను లేకపోవునుగాక. బలాఢ్యులడాళ్లు అవమానముగ
పారవేయబడెను తైలముచేత అభిషేకింపబడని వారిదైనట్టు సౌలు డాలును పారవేయబడెను. 22 హతుల రక్తము
ఒలికింపకుండ బలాఢ్యుల క్రొవ్వును పట్టకుండ యోనాతాను విల్లు వెనుక తియ్యలేదు ఎవరిని హతము చేయకుండ
సౌలు కత్తి వెనుక తీసినది కాదు. 23 సౌలును యోనాతానును తమ బ్రతుకునందు సరసులు గాను నెవరుగల
వారుగాను ఉండిరితమ మరణమందైనను వారు ఒకరినొకరు ఎడబాసిన వారు కారు వారు పక్షిరాజులకంటె
వడిగలవారుసింహములకంటె బలముగలవారు. 24 ఇశ్రాయేలీయుల కుమార్తెలారా, సౌలునుగూర్చి యేడ్వుడి అతడు
మీకు ఇంపైన రక్తవర్ణపు వస్త్రములు ధరింపజేసినవాడు. బంగారు నగలు మీకు పెట్టినవాడు. 25 యుద్ధరంగమునందు
బలాఢ్యులు పడియున్నారు. నీ ఉన్నత స్థలములలో యోనాతాను హతమాయెను. 26 నా సహోదరుడా, యోనాతానా
నీవు నాకు అతిమనోహరుడవై యుంటివి నీ నిమిత్తము నేను బహుశోకము నొందుచున్నాను నాయందు నీకున్న
ప్రేమ బహు వింతైనది. స్త్రీలు చూపు ప్రేమకంటెను అది అధికమైనది. 27 అయ్యయ్యో బలాఢ్యులు పడిపోయిరి.
యుద్ధసన్నద్ధులు నశించిపోయిరి.